# మోడల్ పేపర్

## సర్వ శిక్షా అభియాన్ - ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు - I (2014-15)

## 5 వ తరగతి - తెలుగు

విద్యార్థిపేరు : ........................................................................ సమయం : 2.30 గం.

రోలు నెం. : ........................................................................... మార్కులు : 100

| విద్యా ప్రమాణం | వినడం మరియు మాట్లాడడం | చదవడం - వ్యక్తపరచడం | | స్వీయరచన | సృజనాత్మకత | భాషాంశాలు | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| | | మౌ॥ | రా॥ | | | పద జాలం | వ్యాకరణాంశాలు | |
| ప్రశ్నల సంఖ్య | మౌఖికం | | I (10) | II (8) | III (2) | IV (5) | IV (5) | 30 |
| కేటాయించబడిన మార్కులు | 5 | 5 | 10 | 15 | 5 5 | | 5 | 50 |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

### మౌఖిక పరీక్ష - 10 మా॥

సూచన : వినడం - ఆలోచించి మాట్లాడడం, ప్రశంస వంటి సామర్థ్యాలలో పిల్లల స్థాయిని మౌఖిక పరీక్ష ద్వారా అంచనావేయాలి. వీటికి 5 మార్కులు ఉంటాయి. అదే విధంగా పిల్లలు ధారాళంగా చదవడం గురించి కూడా మౌఖికంగా అంచనా వేయాల్సి ఉంటుంది. దీనికి కూడా 5 మార్కులు ఉంటాయి.

మౌఖిక పరీక్షను రాత పరీక్షకు కొద్ది రోజుల ముందుగానే నిర్వహించుకొని పిల్లల ప్రగతిని నమోదు చేసుకోవాలి.

---

### రాత పరీక్ష - 40 మా॥

## I. ధారాళంగా చదవడం - అర్థం చేసుకోవడం.

**(అ) కింది పేరా చదవండి. ఏదేని ఐదు ప్రశ్నలు తయారుచేయండి. (5×1=5 మా)**

శ్రీశైల క్షేత్రానికి దిగువగా రెండు కిలోమీటర్ల దూరంలో కృష్ణానది ప్రవహిస్తుంది. ఇక్కడ దీనిని పాతాళగంగ అంటారు. దీనిపైన ఆనకట్ట నిర్మించారు. ఈ ప్రాజెక్టు ద్వారా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తున్నారు. పంటలకు నీరు అందిస్తున్నారు. ఈ క్షేత్రంలో పాలధార, పంచధార అనేవి ప్రవహిస్తూ ఉంటాయి.

అ. ______________________________

ఆ. ______________________________

ఇ. ______________________________

ఈ. ______________________________

ఉ. ______________________________

**(2) 'మా తోట' గేయం ఆధారంగా కింది పదాలు జతపరచి రాయండి.**

**(5×1=5 మా)**

- ♦ నిజమైన ప్రేమతో    కలుపు తీస్తాము    1. ____________
- ♦ ఇరవైన కరుణతో    మురిపెంబు మాకు    2. ____________
- ♦ మొగ్గ తొడిగిననాడు    నీళ్ళు పోస్తాము    3. ____________
- ♦ గాటంపు ప్రీతితో    వృద్ధి చేస్తాము    4. ____________
- ♦ శ్రద్ధగా దినదినం    ఎరువు వేస్తాము    5. ____________

## II. రాయడం (స్వీయరచన)

**(1) కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏదేని ఒకదానికి 5, 6 వాక్యాలలో సమాధానం రాయండి. (1×5=5 మా)**

అ. గోపికి ఐదు సంఘటనలు ఎదురయ్యాయి కదా! అందులో మీకు బాగా నచ్చిన సంఘటన ఏది? ఎందుకు నచ్చినదో సొంతమాటల్లో రాయండి. (లేదా)

ఆ. వరి పండించే విధానాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

జ. ______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

**(2) కింది ప్రశ్నలలో ఏవైనా ఐదు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

**(5×2=10 మా)**

(అ) 'అందె వేసిన చేయి' అంటే అర్థం ఏమిటి? దీన్ని ఏ సందర్భంలో వాడతారు?

జ. ______________________________

______________________________

(ఆ) మీరు నాటిన మొక్కలు పెరిగి పూలు పూస్తుంటే మీకు ఎలా ఉంటుందో రాయండి.

జ. ______________________________

______________________________

(ఇ) స్వాతంత్ర్య జెండాను ఎక్కడెక్కడ ఎగరేస్తారు?

జ. ______________________________

______________________________

(ఈ) మనం ఆనందంతో కూడి కన్నీళ్ళను ఎవరికి అర్పించాలి?

జ. ____________________

____________________

(ఉ) నీకు బాగా నచ్చిన ప్రదేశం ఏది? ఎందుకు?

జ. ____________________

____________________

(ఊ) గోపికి మట్టిపాత్రను ఇచ్చింది ఎవరు. దేనికి బదులుగా మట్టిపాత్రను ఇచ్చింది.

జ. ____________________

____________________

## III. సృజనాత్మక వ్యక్తీకరణ (1×5=5 మా)

**(అ) కింది వానిలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.**

1. కింది గేయాన్ని పొడిగించి రాయండి.

తెలుగెంతో హాయిహాయి
మధురంగా ఉండనీయి
తెలుగుతల్లి బిడ్డలుగా
పుట్టడమే భాగ్యమోయి
త్రిలింగాల మనమేల
............................
............................
............................
............................

లేదా

2. మీ పాఠశాలలో జరుపుకునే జెండా పండుగకు మీ తల్లిదండ్రులకు గ్రామస్థులను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను తయారుచేయండి.

## IV. పదజాలం

**(1) కింది వాటికి తగిన సమాధానాలు రాయండి.** **(5×1=5 మా)**

1. కింది పదాలను ఒకే వాక్యంలో ఉంచి సొంతవాక్యం రాయండి.

రైతు, పండుగ, పంట.

____________________

2. కింది వాక్యంలో గీతగీసిన పదం అర్థంతో వాక్యాన్ని మరలా రాయండి.

మనకు దేశానికి ఉత్తరాన ఉన్న హిమాద్రిలో గంగానది పుట్టింది.

____________________

3. కింది పదానికి వచనం మార్చి దానిని సొంతవాక్యంలో ఉపయోగించి రాయండి.

   నేతలు :

   ______________________________

4. కింది పదానికి ఒకటి కంటే ఎక్కువ అర్థాలు (పర్యాయపదాలు) రాయండి.

5. 'రంగు రంగుల పూలు' అనే పదంలో 'రంగు' అనే పదం తర్వాత మళ్ళీ రంగు అనే పదం వచ్చింది కదా! ఇలాంటి పదాలను ఏవైనా రెండింటిని రాయండి.

## V. భాషాంశాలు

**కింది వాటికి తగిన సమాధానాలు రాయండి.** **(5×1=5 మా)**

1. కింది వాక్యం ఏ కాలంలో ఉందో రాయండి.

   శ్రావణ్ పుస్తకం చదువుతూ ఉన్నాడు.

2. కింది వాక్యాన్ని విడదీసి రెండు వాక్యాలుగా రాయండి.

   చిన్నా బడికి వచ్చి, గోడ మీద వార్తలు రాసింది.

3. కింది వాక్యంలో క్రియాపదాన్ని గుర్తించి గీత గీయండి.

   రాహుల్ కథల పుస్తకం చదువుతూ ఉన్నాడు.

4. కింది వాక్యంలో కర్త పదంను గుర్తించి గీత గీయండి.

   తాబేలు కుందేలును ఓడించింది.

5. కింది వాక్యం ఏ కాలంలో ఉందో రాయండి.

   వాణి సంతకు వెళ్ళింది.